

నువ్వు రోజూ అబద్ధం ఆడితే, అది నిన్ను రేపు కూడా ఆడవలసిన దుస్థితికి తీసుకువస్తుంది.
- శ్రీరంగం శ్రీనివాసరావు

# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 | సంచిక : 28 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 17-01-2021 ) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## దివిస్ బాధితుల కన్నీళ్లు తుడవమంటే మంత్రి గౌతం రెడ్డి గారు కథలు చెబుతున్నారు_ _ _



న్యూస్ ( జనస్వరం ) : దివిస్ లాబోరేటరీస్ బాధితుల కన్నీళ్లు తుడవమని అడుగుతుంటే పంచాయితీ ఎన్నికలు నిర్వహించ డంపై మాట్లాడమని గౌరవనీయ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ మేకపాటి గౌతం రెడ్డి గారు అడుగుతున్నారంటే ఆయన విజ్ఞతపై సందేహాలు కలుగుతున్నాయి. ఆయన చెబు తున్న మాటలు సమస్యను ఏమార్చేదిగా బోడిగుండుకీ బొటన వేలుకీ ముడిపెట్టినట్టు ఉంది. తూర్పు గోదావరి జిల్లా తొండంగి మండలం కొత్తపాకల గ్రామంలో ఏర్పాటవుతున్న దివిస్ లాబొరేటరీస్ కర్మాగారం కారణంగా అక్కడి 15 గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజలు చేస్తున్న ఆక్రందనలు మీ చెవులకు సోకడం లేదా గౌతంరెడ్డి గారు? ఆ కర్మాగారానికి అనుమతులు ఇచ్చింది చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం అని మీరు తప్పించుకోవడానికి ప్రయత్నించడం ఎంత వరకు సబబో మరోసారి ఆలోచించండి. చంద్రబాబు ప్రభుత్వం అనుమతులు ఇస్తే మీరు ఆపరా? ఆపలేరా? ఆయన ప్రారంభించిన అన్నిటినీ ఒక్కొక్కటిగా రద్దు చేశారు కదా.. రాజధాని అమరావతిని ఆపారు. పోలవరం ప్రాజెక్టును రివర్స్ లో తీసుకువెళ్తున్నారు. మరి అదే విధంగా దివిస్ కర్మాగారంపై అక్కడి ప్రజల మనోభావాలకు అనుగుణంగా చర్యలు తీసుకొని.. ఆ పరిశ్రమపై ఓ నిర్ణయం తీసుకోవచ్చుగా.

కనీసం అరెస్టు చేసిన 36 మందిని సైతం విడిచిపెట్టలేరా? ఆ 36మంది సూటు కేసు కంపెనీలు పెట్టి మోసాలు చేశారా? లేదా ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చి నీకింత... నాకింత అని కిక్ బ్యాక్స్ తీసుకున్నారా? లేదా ప్రత్యర్థులను పథకం ప్రకారం హతమార్చారా? కేవలం ఫ్యాక్టరీ వద్దన్నందుకు అమాయకులను అరెస్టులు చేసి జైళ్లలో పెడతారా? వారి కుటుంబాల శోకం మీ ప్రభుత్వానికి తప్పక తగులుతుంది. ఆ 36మందిని విడిచిపెట్టమని మీరు రివ్యూల్లో చెబుతున్నారని వార్తల్లో చదివాం. ఆ అమాయకులు మాత్రం ఇంకా జైల్లోనే ఉన్నారు. అంటే మీ మాటను ఎవరూ పట్టించుకోవడం లేదు అని అర్థం చేసుకోవాలా? 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని ఏడాదిన్నర క్రితమే మీ ప్రభుత్వం ప్రకటించిందని మీరు మీ ప్రకటనలో పేర్కొన్నారు. అటువంటప్పుడు మీరు మళ్లీ నాలుగు రోజుల కిందట నుంచే ఆ విషయాన్ని ఎందుకు చెబుతున్నారు. నిజంగా ఏడాదిన్నర కిందటే మీ ప్రభుత్వం 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే అని నిర్ణయం తీసుకుంటే ఆ విధంగా ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో గౌరవనీయ మంత్రిగారు చెప్పగలరా? మీ ప్రభుత్వం నిర్వాకం కారణంగా ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ కంపెనీ వెనక్కి వెళ్లిపోవడాన్ని కాదనగలరా? ఎలక్ట్రిక్ బస్సుల తయారీ యూనిట్ ను ఏర్పాటు చేసిన అశోక్ లేల్యాండ్ కంపెనీ ఉత్పత్తిని ప్రారంభించకపోవడానికి కారణం వివరించగలరా? కార్ల తయారీ కంపెనీ కియాకు సంబంధించిన ప్రతినిధులను మీ నేతలు ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టారో మీకు తెలిసిందేగా! ఇలా చెప్పుకొంటూపోతే ఎన్నో ఉన్నాయి. ( మిగతా 3 లో )

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి : యువ నాయకులు వంగ లక్ష్మణ గౌడ్



తెలంగాణ ( జనస్వరం ) : ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వంగ లక్ష్మణ్ గౌడ్ కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించిమాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పాటుపడడంతో పాటు సామాన్యులకు అండగా నిలబడుతూ యువతకు సామాన్యులకు రాజకీయాలలో అవకాశం కల్పించడం ద్వారా సమాజంలో సామాజిక మార్పు కోసం జనసేన పార్టీ కృషి చేస్తుందని వివరించారు. పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ ఎంతో ఉన్నత లక్ష్యాలతో రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. సామాజిక మార్పు సామాజిక సేవ కోసం నూతన జనసేన పార్టీని ప్రారంభించడం జరిగిందన్నారు. (మిగతా 4 లో)

## శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు ఇంటిలో పోలీస్ తనిఖీలు అప్రజాస్వామికం : రైల్వేకోడూరు జనసేన నాయకులు




కడప ( జనస్వరం ) : జనసేన పార్టీ తాడేపల్లిగూడెం ఇంచార్జ్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాసులు గారి ఇంటి పై రాత్రి 11:30 నిమిషములకు పోలీస్ శాఖ, సరైన కారణాలు లేకుండా మరియు సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు నిర్వహించడం ఆక్షేపణీయం అని రైల్వేకోడూరు జనసేన పార్టీ నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు, ఎదల అనంత రాయలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోలో వాళ్లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రశ్నించే జనసేన పార్టీ నాయకుల గొంతులు నొక్కే యాలని ఇలాంటి పనులు చేయడం మంచిది కాదని తెలుపుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే ప్రజాపోరాటాలకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పండుగ సమయాలలో ఇలాంటి సోదాలు నిర్వహించిన పోలీసు శాఖ వారిపై కోర్టు ద్వారా చట్టబద్ధ చర్యలుంటాయని తెలిపారు. సంక్రాంతి పర్వదిన సమయంలో, ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా పోలీసులు మా పార్టీ నాయకుడి ఇంటిపైకి తనిఖీలకు వెళ్లడంపై పోలీసు శాఖ సమాధానం ఇవ్వాలి. శ్రీనివాస్ గారి ఇంటిలో భోగి రోజు రాత్రి వేళ పోలీసులు తనిఖీల పేరిట భయభ్రాంతులకు గురి చేయడం అప్రజాస్వామికం. రాష్ట్రంలో పోలీస్ విభాగం తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నదని ఈ సంఘటన ద్వారా ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ప్రభుత్వ శాఖలు జనసేన పార్టీ నాయకులపై చర్యలు తీసుకునే ముందు కారణాలతో ముందుకు రావాలని తెలిపారు.

## జగ్గంపేట నియోజకవర్గంలో ఇంటింటికి జనసేన పంట కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు



జగ్గంపేట ( జనస్వరం ) : తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం సుబ్బయమ్మ పేట గ్రామంలో పాఠంశెట్టి సూర్యచంద్ర గారి ఆధ్వర్యంలో ఇంటింటికి జనసేన ఇంటి పంట విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. అలాగే గ్రామ అభివృద్ధి, సేవా కార్యక్రమంలో తదేకం ఫౌండేషన్ సహకారంతో నియోజకవర్గంలోని సుబ్బయ్యమ్మపేట గ్రామంలో ఉన్న దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందజేయడం జరిగింది. అలాగే NRI జనసైనికులు సహకారంతో ఏర్పాటు చేయబడ్డ జనసేన సంచార గ్రంథాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లాజనసేన నాయకులు పాల్గొన్నారు. పాతంశెట్టి సూర్యచంద్ర గారు ఈ కార్యక్రమంలో జనసైనికులకు జనసేన సిద్ధాంతాలను వివరిస్తూ వాటిని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో వివరించారు. అలాగే వచ్చే స్థానిక ఎన్నికలను ప్రస్తావిస్తూ గ్రామాల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. అదే విధంగా జనసేన ఇంటి పంట ద్వారా నేటి వరకూ 2500 గృహాలకు విత్తనాలను పంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ PAC సభ్యులు పంతంనానాజీ గారు, PAC సభ్యులు శ్రీ కందులదుర్గేష్ గారు, పిఠాపురం జనసేన నాయకులు శ్రీ తలగంశెట్టి వెంకటేశ్వరరావు గారు మరియు మండల పార్టీ ప్రెసిడెంట్స్, జగ్గంపేట సమన్వయకర్త బోదిరెడ్డి శ్రీనివాస్, బీజేపీ నాయకులు, స్థానిక జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టు .. బంగారమే పొదుపుగా వాడుకుందాం

## సంపాదకీయం

నీటిని పొదుపుగా వాడేవారు ధనాన్ని కూడా పొదుపుగా వాడుతారట! నీటిని దుబారా చేసే వారు డబ్బును కూడా అలానే దుబారా చేస్తారట. ఈ భూమి మీద లభిస్తున్న మొత్తం నీటిలో 97 శాతానికి పైగా సముద్రజలం. అది ప్రాణులకు ప్రత్యక్షంగా ఉపయోగపడేది కాదు. మరో రెండు శాతానికి పైగా మంచు రూపంలో ఉంది. మిగిలిన ఒక్క శాతంకన్నా తక్కువే ప్రాణులకు పనికివచ్చేది. అదే మంచినీరన్న మాట! ఇప్పుడా మంచినీటికి పెద్ద ముప్పు ఏర్పడింది. అధిక జనాభా తదితర వాస్తవాల వల్ల నీటి వినియోగం పెరిగి చాలీచాలని పరిస్థితి ఒకటైతే, దారుణమైన కాలుష్యం మరొకటి! వాతావరణం కాలుష్యం పెరిగి మంచుమీద ఒత్తిడి మొదలైంది. భూగోళం మీది సమతుల్యానికి మంచు కూడా ఒక ఆధారం. అది కాస్తా కరిగిపోతే, జలప్రళయం సంభవించి నేల తుడిచిపెట్టుకు పోతుంది. నీరే మన జీవనానికి ఆధారం. నదీ పరివాహక ప్రాంతాలలోనే నాగరికత, సంస్కృతీ అభివృద్ధి చెందటం మనకు తెలిసిన విషయమే! నీరు మనకు ఆహారం. నీరే మనకు ఆధారం. రవాణా వ్యవస్థకు కూడా మనం నీటిని వాడుకుంటున్నాం. నీటి కోసం జరుగుతున్న ఉద్యమాలను చూస్తున్నాం. రాబోయే కాలంలో వచ్చేవి 'జలయుద్ధాలే'! ప్రకృతితో ఇకనైనా పరిహాసాలు ఆపేసి, ప్రకృతి వనరులను అతి పవిత్రంగా చూసుకోవటం నేటి మన తక్షణ కర్తవ్యం. అడవులను ఆక్రమించుకుంటున్నాం. స్మశానాలను ఆక్రమించుకుంటున్నాం. చెరువులు ఇతర జలాశయాలను నగరాల్లో ఎప్పుడో ఆక్రమించారు హిరణ్యాక్షుడివర ప్రసాదులు! నిజం చెప్పాలంటే మనమే నీటిని తరిమివేసాం. చాలా నదులు అంతర్థానం అయిపోయి, అంతర్వాహినులుగా ఉన్నాయి. వాటిలో మన రాష్ట్రంలోని శ్రీ కాళహస్తిలోని సువర్ణముఖి నది ఒకటి.

ఇటువంటి నదులు మనదేశంలో షుమారు 50కి పైగా ఉన్నాయని అంచనా! భూమిలోకి వెళ్ళిపోయిన ఆరావళి పర్వత ప్రాంతాలలో శుష్కించిపోయిన అయిదు నదులను బతికించిన 'జలబ్రహ్మ' జలభాష, ఘోషను అర్థం చేసుకోగల మహామనీషి, రామన్ మెగసెసే అవార్డ్ గ్రహీత, తరుణ్ భారత్ సంఘ్ అధినేత అయిన శ్రీ రాజేంద్రసింగ్ ను గురించి మనలో ఎంతమందికి తెలుసు? క్షామపీడిత గ్రామసీమలకు నీటిని రప్పించి సస్యశ్యామలం చేసిన జలదాత ఆ మహానుభావుడు! ఆయన స్ఫూర్తితో తెలుగులో 'జలగీతం' అనే 110 పుటల దీర్ఘ కవితను(తెలుగులో వచ్చిన మొదటి దీర్ఘ కవిత ఇదే!) అద్భుతంగా వ్రాసి ఎందరినో ఉత్తేజపరచిన డాక్టర్. యన్. గోపి గారు. మనకు రోజుకి కనీసం 30-50 లీటర్ల పరిశుభ్రమైన, సురక్షితమైన నీరు అవసరం. కానీ ఇప్పటికీ 88. 4 కోట్ల మంది ( 884 మిలియన్ల మంది) ప్రజలకు సురక్షితమైన నీరు అందుబాటులో లేదు. వేసవి వస్తోందంటేనే భయమేస్తోంది. నీటి కొరత దడ పుట్టిస్తుంది. బిందెలతో బారులు తీరే జనాలు కనిపిస్తారు. నీరు లభించని ప్రాంతాలలో ఎదురయ్యే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. భూమి ఏర్పడినప్పుడు ఎంత నీరు ఉందో ఇప్పుడూ అంతే ఉంది. పెరగడం కానీ తరగడం కానీ కాలేదు. కానీ ఆ నీటిని వాడుకునే వారి జనాభా మాత్రం విపరీతంగా పెరిగిపోయింది. అందుకే ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది నీటి కోసం కటకటలాడుతున్నారు.

ఉన్న మంచినీటిని మనం పొదుపుగా వాడకపోగా కలుషితం కూడా చేస్తున్నాం. భారతదేశ చరిత్రలో మునుపెన్నడూ లేనంతటి తాగునీటి ఎద్దడి ఏర్పడింది. దేశంలో సుమారు 60 కోట్లమందినితాగునీటికొరతతీవ్రంగాపీడిస్తోంది. ఇది ఇక్కడితో ఆగిపోలేదని, ముమ్ముందు సమస్య మరింత తీవ్రం కానుందని నీతి ఆయోగ్ తన తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలోని 24 రాష్ట్రాల్లో పరిశీలన జరిపి నీతి ఆయోగ్ ఈ విషయం వెల్లడించింది.



ప్రపంచంలో 500కు పైగా మంచినీటి నదులు కలుషితమైపోయాయి. ప్రపంచంలో భారీ యుద్ధాల్లో చనిపోయిన వారి కన్నా, కలుషిత నీటి వల్ల మరణించిన వారే ఎక్కువ. ఏడాదికి 40 లక్షల మంది కలుషిత నీరు తాగి చనిపోతున్నారు. ఒక కిలో బియ్యాన్ని పండించడానికి 5000 లీటర్ల నీరు అవసరమవుతుంది. అరకిలో కాఫీ తయారవడానికి 11, 000 లీటర్ల నీరు అవసరం. కార్పొరేట్ కంపెనీలు ఆరోగ్యానికి హాని కలిగించే శీతల పానీయాల కోసం వృథా చేస్తున్న మంచి నీటికి ఇక లెక్కే లేదు. కొన్ని రాష్ట్రాలు ఈ శీతల పానీయాలను నిషేధించాలని కూడా చూస్తున్నాయి. ప్రపంచ జనాభాలో భారత్ జనాభా 16 శాతంగా ఉంది. కానీ ప్రపంచ నీటి వనరుల్లో భారత నీటి వనరులు కేవలం నాలుగు శాతంగానే ఉన్నాయి. ప్రస్తుతమున్న వెయ్యి మిలియన్ల జనాభాకు తలసరి నీటి లభ్యత సంవత్సరానికి ఒక్కో వ్యక్తికి 1. 170 క్యూబిక్ మీటర్లుగా ఉంది. తీవ్రంగా ఉన్న నీటికొరత అవసరాలకు వాడుకునే వారి మధ్య ఘర్షణలకు దారి తీస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సమీప భవిష్యత్తులో నీటి యుద్ధాలు ఖాయమని నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. మన దేశంలో మాత్రం ఇప్పటికే నదీ జల వివాదాలు తలెత్తుతున్నాయి. జల వివాదాలకు పెరుగుతున్న నీటి వినియోగమే ప్రధాన కారణం. వర్షాలు తగ్గడం, నదీ ప్రవాహంలో తేడా, అనుమతులు లేకుండా డ్యామ్ల నిర్మాణానికి ప్రయత్నించడం మరి కొన్ని కారణాలు. 2050 నాటికి బ్రహ్మపుత్ర, బారక్, తపతి నుంచి కన్యాకుమారి వరకు పశ్చిమ దిశలోకి ప్రవహించే నదుల్లో మాత్రమే తగినంత నీరు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నీటి విలువను తెలిపే పవర్ పాయింట్ ప్రజంటేషన్ ను మరో మహామనీషి, మన మాజీ రాష్ట్రపతి శ్రీ అబ్దుల్ కలాంగారు తయారు చేసి ఎప్పుడో ప్రజెంట్ చేసారు.కానీ మనమే పట్టించుకోలేదు. వాటిని పట్టించుకోలేదు.

అంతేకాదు.. 21 నగరాలు తాగునీటి విషయంలో పెను ప్రమాదం అంచున ఉన్నాయని హెచ్చరించింది. ఆయా నగరాల్లో తాగునీటి అవసరాలు రోజురోజుకీ పెరుగుతుండగా అక్కడి భూగర్భ జలాలు మాత్రం అంతకంటే వేగంగా అడుగంటుతున్నాయని తేల్చింది. ఇదే పరిస్థితి కొనసాగితే ఆ 21 నగరాల్లో 2020 నాటికి భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోతాయని హెచ్చరించింది. నీటి ఎద్దడి ప్రభావం వల్ల ఆహార భద్రతకు ముప్పు కలగొచ్చని నీతి ఆయోగ్ చెప్పింది.

దేశంలో వినియోగమయ్యే నీటిలో 80 శాతం వ్యవసాయానికే ఉపయోగిస్తుండడంతో నీటి కొరత ప్రభావం ఆహార ఉత్పత్తులపైనా పడనుంది. దేశంలోని అనేక నగరాలు, పట్టణాలు ఏటా వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొంటుంటాయి. ఇంటింటికీ తాగునీటి సరఫరా చేసేలా సువ్యవస్థీకృతమైన ఏర్పాట్లు లేకపోవడం వల్ల ఏటా ఈ పరిస్థితి తప్పడం లేదు. వేసవి వచ్చిందంటే పబ్లిక్ కుళాయిలు, వీధుల్లోకి వచ్చే నీళ్ల ట్యాంకర్ల వద్ద బిందెలతో బారులు తీరడం సర్వసాధారణమైపోయింది. ప్రభుత్వం అరకొరగా సరఫరా చేసే నీరు చాలక ప్రయివేటు ట్యాంకర్లనూ ఆశ్రయిస్తుంటారు. ఇక గ్రామాల్లో అయితే స్వచ్ఛమైన తాగునీరు దొరక్క ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోందని.. దేశవ్యాప్తంగా ఏటా 2 లక్షల మంది అపరిశుభ్రమైన నీరు తాగడం వల్ల రోగాలకు గురై మరణిస్తున్నారని ఈ నివేదిక వెల్లడించింది.

మరోవైపు పట్టణాలు, నగరాలు విస్తరిస్తుండడంతో పట్టణాల్లోని జలవనరులపై మరింత భారం పెరుగుతోంది. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం 2030 నాటికి దేశంలో తాగునీటి సరఫరా కంటే అవసరం రెండింతలు ఉంటుందని అంచనా. అంతేకాదు... నీటి కొరత కారణంగా దేశ స్థూల దేశీయోత్పత్తిలో 6 శాతం తగ్గుదల నమోదు కావొచ్చని అంచనా వేసింది. అయితే, జలయాజమాన్యం విషయంలో కొన్ని రాష్ట్రాలు మిగతా రాష్ట్రాల కంటే మెరుగైన స్థితిలో ఉన్నాయి. నీతిఆయోగ్ జలయాజమాన్య సూచిలో గుజరాత్ ప్రథమస్థానంలో నిలవగా..మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.

అధ్యయనం చేసిన 24 రాష్ట్రాల్లో 15 గత ఏడాది కంటే కొంత ప్రగతి సాధించాయి. మరోవైపు జలయాజమాన్యం విషయంలో అట్టడుగున ఉన్న ఉత్తర్ప్రదేశ్, హరియాణా, బిహార్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లోనే దేశ జనాభాలో సుమారు సగం మంది నివసిస్తుండడం ఆందోళనకర అంశం. అంతేకాదు.. వ్యవసాయ ఉత్పాదకతా ఈ రాష్ట్రాల్లోనే ఎక్కువ. ఇలాంటి రాష్ట్రాలు జలయాజమాన్యంలో వెనుకబడడంపై నీతి ఆయోగ్ నివేదిక ఆందోళన వ్యక్తంచేసింది. జల వినియోగం, యాజమాన్యం విషయంలో కుటుంబాలు, పరిశ్రమలకు సంబంధించిన కచ్చితమైన సమాచారం అందుబాటులో లేకపోవడంతో ప్రభుత్వాలు ఈ పరిస్థితిని చక్కదిద్దడంలో ఇబ్బంది పడుతున్నాయని నీతి ఆయోగ్ అభిప్రాయపడింది.

ప్రభుత్వాలు ఇలా ఆలోచించకపోవటం వల్లే సహజ వనరు అయిన నీరు ఇప్పుడు వ్యాపార వస్తువుగా మారింది. డబ్బున్నవాళ్లకు కావాల్సినంత దొరుకుతోంది. పేదలు కిలో మీటర్ల దూరం నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. నీటిని పొదుపు చేస్తే సమాజానికి మేలు చేసినట్లే. ప్రకృతి ఇచ్చిన సంపద, వరం నీరు. అంత విలువైన నీటిని వృథా చేయటం ఒక విధంగా పాపం. నీరు సమృద్ధిగా ఉంటే సాగు బాగుంటుంది. కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు , ధాన్యం బాగా పండుతాయి. అందరికీ పని, ఆహారం దొరుకుతాయి. డబ్బు సంపాదిస్తారు. ఇలా చెప్పుకుంటూ పోతే నీటి ఉపయోగాలెన్నో. నీటికి సహజ వనరులైన చెరువులను, సరస్సులను, నదులను మనం సంరక్షించుకోవాలి. వ్యర్థాల నిర్వహణలో లోపాలు, పెరుగుతున్న రసాయన ఎరువుల, కల్తీ పురుగు మందుల వాడకంతో భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి.

బీహార్, పశ్చిమ బెంగాల్ లలో భూగర్భ జల మట్టా లు పూర్తిగా తగ్గిపోయాయి. ఫలితంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసే వీల్లేక కుటుంబాలతో కలిసి నగరాలకు వలస వెళ్తున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే రానున్న రోజుల్లో నీటి కోసం యుద్ధాలు జరిగే ప్రమాదం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా 500కు పైగా మంచినీటి నదులు కలుషితమయ్యాయి. భారీ యుద్ధాల్లో చనిపోయిన సైనికుల కన్నా కలుషిత నీరు తాగి మరణించినవారే ఎక్కువంటే అతిశయోక్తి కాదు. ఏడాదికి 40 లక్షల మంది కలుషిత నీరు తాగి మృత్యువాత పడుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది.

" జలం మన బలం. నీటిని వృథా చేయకండి. నీటిని వృధాచేస్తే ఆఖరికి 'కన్నీరు'కూడా కరువవుతుంది! "

Source : అక్కడక్కడా అంతర్జాలంలో సేకరించినది.

## దివిస్ బాధితుల కన్నీళ్లు తుడవమంటే మంత్రి గౌతం రెడ్డి గారు కథలు చెబుతున్నారు...

( మొదటి పేజీ తరువాయి )

దివిస్ ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేసింది ఎవరు? మీ పార్టీ నాయకుడు, మీ పార్టీ వారు కాదా? ఎన్నికల ముందు మీరు పలికిన ప్రగల్భాలు గురించి తొండంగి మండలంలోని రాళ్లు రప్పలు కూడా చెబుతాయి. ఎన్నికలకు ముందు ఆ ప్రాంతానికి వెళ్ళిన మీ నాయకుడు జగన్ రెడ్డి గారు తాను అధికారంలోకి వస్తే దివిస్ ను బంగాళా ఖాతంలో కలిపేస్తాను అని స్థానికులను రెచ్చగొట్టినందువల్లే కదా.. ఇప్పుడు ఆ అమాయక ప్రజలు దివిస్ పరిశ్రమకు వ్యతిరేకంగా రోడ్ల పైకి వస్తోంది. 151 స్థానాలను ప్రజలు మీకు అప్పగించింది తప్పుఒప్పులను సరిచేసి సమన్యాయం అందించమనే కదా? మరి మీరిప్పుడు ఏం చేస్తున్నారు? ఆ తప్పుల నుంచి ప్రయోజనాలు పొందడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు. ముందుగా 36 మందిని బేషరతుగా విడుదల చేసి అక్కడ ప్రజలు ఏం కోరుతున్నారో అది చేయడానికి ప్రయత్నించండి. నేను 10వ తరగతి నెల్లూరులో చదివిన విషయాన్ని ప్రజలందరికీ తెలియజేసినందుకు సంతోషం. యూకేలో ఎమ్.ఎస్. చదివిన మీరు ఆ 36 మంది బాధితులను విడుదల చేయించి ఆ విషయం కూడా ప్రపంచానికి తెలియజేయండి. సంతోషిస్తాం అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు.

## జనసేన పార్టీలోకి కొత్తపేట నియోజకవర్గం వానపల్లి గ్రామ టీడీపీ ప్రముఖులు భారీగా చేరికలు



కొత్తపేట ( జనస్వరం ) : కొత్తపేట నియోజకవర్గంలో, కొత్తపేట మండలం, వానపల్లి గ్రామానికి చెందిన పలువురు తెలుగుదేశం ప్రముఖులు, జనసేనాని పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు నచ్చి, జనసేన పార్టీ వైపు ఆకర్షితులై, జనసేన పార్టీలోకి జనసేన నాయకులు బండారు శ్రీనివాస్ సమక్షంలో భారీగా చేరారు. కొత్తపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నదని, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రజల్లో మార్పు వచ్చిందని రానున్న రోజుల్లో ఇంకా భారీగా చేరికలు ఉంటాయని తెలియజేసారు. అన్ని పార్టీల నుంచి జనసేన పార్టీలోకి వలసలు పెరుగుతాయని, జనసేనపార్టీ సిద్ధాంతాలు నచ్చి మెచ్చి జనసేన వైపు ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని అని అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో అవినీతి లేని, మచ్చలేని నాయకుడు ఒక జనసేనాని పవన్ కళ్యాణ్ మాత్రమేనని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించారని, మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ఒక్క పవన్ కళ్యాణ్ కు మాత్రమే సాధ్యమని, ఆంధ్ర రాష్ట్రం ప్రస్తుతం అప్పుల రాష్ట్రంగా మారిపోతుందని అన్నారు. జనసేన పార్టీలో చేరిన నాయకులు ఎంతో ఆవేదన వ్యక్తం చేస్తూ, పలువురు తెలుగుదేశం నాయకులు జనసేన పార్టీ వైపు ఆకర్షితులై బండారు శ్రీనివాస్ సమక్షంలో ఈ రోజు భారీగా చేరనున్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ, బీజేపీతో కలిసి తప్పకుండా అధికారం చేపడుతుందని, ఈ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం ఎంతో అవసరమని, అలాగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వం ఈ దేశానికి మరింత అవసరమని అన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీలోకి చేరిన,వానపల్లి గ్రామ టిడిపి సీనియర్ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, తన అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిద్ధాబత్తుల మాణిక్యాలరావు, గొల్లపల్లి రామకృష్ణ, బొక్కే సత్యనారాయణ, గొల్లపల్లి ఆనంద్ కుమార్, బళ్ళ వెర్రియ్య, సాదే గణేష్, సాయిబాబు, ఇళ్ళ కృష్ణార్జున రావు, బండారు నాగేశ్వరరావు, బండారు సత్తిబాబు, జనసేన పార్టీలోకి చేరినారు. వీరితో పాటు గ్రామ జనసైనికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ పూరి గుడిసె దగ్ధం : నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందించిన JSP రెవల్యూషన్ టీం



తూర్పుగోదావరి ( జనస్వరం ) : తూర్పు గోదావరి జిల్లా, తుని మండలం డీ పోలవరం గ్రామంకు చెందిన నిరుపేద, ఏటువంటి జీవనాధారం లేని రేపర్తి. లోవ (37) అనే మహిళ, తన ఇద్దరు పిల్లలు, నివసిస్తున్న పూరి గుడిసెలో ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పుఅంటుకోని, ఇల్లు మొత్తం కాలి బూడిద అయ్యింది. ఏ దిక్కు లేని ఆ ఇంటికి సహాయం కోసం జనసేన (రెవల్యూషన్ టీం ) JSP Revolution Team మెంబర్స్ కలిసి 3 నెలలకి సరిపడే కిరాణ సరుకులతో పాటు 3000/- నగదు పండగ సందర్భంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన టీమ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమ కోసం సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు




మైలవరం ( జనస్వరం ) : నియోజకవర్గ జనసేన పార్టీ ఆఫీసులో అక్కల రామ్ మోహన్ రావు గారి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు జరిగినాయి. ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ వీర మహిళలు పాలు పొంగించి ప్రారంభించారు. తర్వాత పూజా కార్యక్రమం నిర్వహించి భోగి మంటలు వెలిగించి కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలు 2020 సంవత్సరంలో కారోనకారణంగా పడినటువంటి బాధలను పారద్రోలి కొత్త సంవత్సరంలో అందరూ కూడా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వెలుగొందాలని కోరుకుంటూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అయినటువంటి అక్కల రామ్మోహన్ రావు గారు అలాగే మండల పార్టీ నాయకులు చెరుకుమల్లి సురేష్, శ్రీకాంత్ గారు,ఉదయ్ గారు,బ్రహ్మయ్య గారు,రమేష్, రాయుడుగారు, రమేష్ గారు, సతీష్ గారు, మురళి కృష్ణ గారు, వీర మహిళలు లక్ష్మీ గారు, కాంతారావు గారు, జనసేన పార్టీ కార్యకర్తలు , జనసేన నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ముంపు బాధితులకు అండగా నిలబడితే అరెస్టులు చేస్తారా : ఎమ్మిగనూరు జనసేనపార్టీ నాయకులు




కర్నూలు (జనస్వరం): శ్రీశైలంలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని శాంతియుతంగా కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న జనసేన పార్టీ నాయకులు పవన్ కుమార్, మైనారిటీ నాయకులు అర్షద్ లను అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటని న్యాయం కోరితే అరెస్టులు చేస్తారా అని జనసేనపార్టీ గోనెగండ్ల మండల సమన్వయకర్త ఖాసీం సాహెబ్, సుబాన్ తెలిపారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా శ్రీశైలంలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు జీవోనెం 98 ప్రకారం ఆదుకుంటామని ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వాలు ఏళ్ళు గడుస్తున్నా న్యాయం జరగడం లేదని ప్రశ్నిస్తే అరెస్టులు అక్రమాకేసులు బనాయించడం దారుణమన్నారు. దళిత నాయకులపై పెడుతున్న అక్రమ కేసులకు వ్యతిరేకంగా భూనిర్వాసితులకు అండగా నిలబడిన జనసేనపార్టీ నాయకులను సైతం అరెస్టులు చేసి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సంకెళ్లతో సమాధానం ఇస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. భూనిర్వాసితులు దాదాపు 674 మంది బాధితులు ఎన్నో ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరిగితే కేవలం 12 మందికి మాత్రమే జలమండలిలో ఉద్యోగాలు కల్పించి చేతులు దులుపుకొవడం భావ్యం కాదన్నారు. భూనిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు,

## విశాఖలో విండ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన జనసేన నాయకులు



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం శ్రీహరిపురం లో సంక్రాంతి సందర్భంగా PRG గ్రూప్ వారు నిర్వహిస్తున్న "విండ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్" ఈరోజు చివరి రోజు సందర్భంగా విజేతలకు, రన్నర్స్ కి ట్రోఫీలు మరియు ప్రైజ్ మని ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమ కి ముఖ్య అతిధి గా పాల్గొన్న అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ సేల్స్ & ట్యాక్స్ శ్రీ రాంబాబు గారు, పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులు శ్రీ పీలా రామకృష్ణ గారు 60వ వార్డు జనసేన కార్పొరేటర్ అభ్యర్థి శ్రీ మొజ్జడ చంద్ర మౌళి గారు, 40వ వార్డ్ జనసేన పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీ కంటం రెడ్డి శివ శంకర్ గారు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంను ఇంత చక్కగా నిర్వహించిన పి.అర్.జి గ్రూప్ ముఖ్య సభ్యులు సత్తిబాబు, అప్పారావు, రమేష్, కళ్యాణ్, ఇంద్రజిత్, టీం జె.సి.ఎఫ్ తదితరులు అందరికీ అభినందనలు తెలియజేశారు.

## గోశాలలో కనుమ వేడుకలు నిర్వహించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు



మన జీవనయానంలో తోడుగా ఉన్న పశుపక్ష్యాదులను సైతం పూజించడం హిందూ ధర్మంలో కనిపిస్తుంది. కనుమ పండుగ రోజున మన పాడి పంటలకు దోహదపడ్డ పశు సంపదను ఆరాధిస్తాం. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కనుమ వేడుకలను గోశాలలో సంప్రదాయబద్ధంగానిర్వహించారు.హైదరాబాద్ లోని తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న గోశాలలో కనుమకు సంబంధించిన పూజలను చేపట్టారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి : యువ నాయకులు వంగ లక్ష్మణ గౌడ్

( మొదటి పేజీ తరువాయి )

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం గత ఏడు సంవత్సరాలుగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తూ లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించిన అప్పుడే ప్రజలలో రాజకీయ నాయకుడిగా చెరగని ముద్ర వేసుకుంటారని వివరించారు. సాధారణ ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయాలని త్వరలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం కల్పించేలా జనసేన పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర నాయకులతో పాటు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమవరంలో ఉన్న సమస్యలను తీర్చాలని అధికారులకు వినతి పత్రాన్ని అందించిన జనసేన నాయకులు



భీమవరం ( జనస్వరం ) : భీమవరం పట్టణం లోని 18,19వ వార్డులలో మురుగునీరు నిలిచిపోవడంతో దుర్గంధం వెదజల్లుతూ, ప్రజల అనారోగ్యానికి కారణమవుతోందని అధికారులు పట్టించుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 18,19 వార్డు ప్రజలతో కలిసి అధికారులకు వినతిపత్రం అందించారు. గతంలో చేపట్టిన రోడ్డునిర్మాణం ఎత్తుగా ఉండడం, దానికి అనుగుణంగా డ్రెయినేజి నిర్మాణం లేకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోతుందన్నారు. దీంతో దోమలు,కీటకాలు పెరిగిపోతున్నాయని, అలాగే నిలవవున్న ఈ మురుగునీరు మంచినీటి పైపులలో కలుస్తుండడంతో మంచినీరు తాగడానికి పనికిరాకుండా పోతోందని, దీంతో ఈ వార్డులలోని ప్రజలు అనారోగ్యం బారినపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

జనస్వరం న్యూస్ వార పత్రిక నందు సంపాదకీయం రాయాలనుకుంటున్నారా ? అయితే మమ్మల్ని సంప్రదించండి..

వాట్సప్ : 9642067900
మెయిల్ : janaswaramnews@gmail.com

## డ్రైనేజి సమస్యను తీర్చాలను ఏలూరు జనసేన నాయకుల నిరసన



ఏలూరు ( జనస్వరం ) : ప్రజా సమస్యలపై జనసేన పార్టీ చేస్తున్న పోరాటంలో భాగంగా స్థానిక ఆర్ టి ఓ కార్యాలయం వెనుక ఉన్న సాయినాథ్ నగర్ కాలనీ నందు, గత 6 నెలలు కాలంగా పక్కా డ్రెయిన్ లేకపోవడం వలన ఉండవల్లి అపార్ట్ మెంట్ నుండి వచ్చే మురుగునీరు రోడ్ మీదకి పారుతుంది. దీనివల్లన రోడ్డు నిరుపయోగంగా మారి ఆ దారి వెంట వెళ్ళవలసిన సుమారు 50 కుటుంబాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పక్కా డ్రెయిన్ లేని కారణంగా వ్యర్థాలు పేరుకుపోయి ప్రజలు అనారోగ్యపాలు అవుతున్నారు. దుర్వాసన, దోమల బెడదతోపాటూ, చెత్తా చెదారం పేరుకుపోవడంతో పాములు కూడా వస్తూ ఉండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పడుతున్న ఇబ్బందులను పంచాయతి అధికారులకు ఎన్నిసారులు విన్నవించినా ప్రయోజనం లేక స్థానిక ప్రజలు జనసేన పార్టీ ఏలూరు ఇన్చార్జ్ రెడ్డి అప్పల నాయుడు గారి దృష్టికి తేవడంతో అక్కడి పరిస్థితిని స్వయంగా పరిశీలించిన ఆయన, తక్షణమే అపార్ట్ మెంట్ నుండి వ్యర్థాలను పక్కా డ్రెయిన్ ద్వార మళ్ళించే పనిని చేపట్టి అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని, సానిటరీ మరియు వైద్యాధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడాలని, అసలే కొత్త కొత్త రోగాలతో సతమతమవుతున్న ప్రజలకు ఆరోగ్య భరోసా ఇవ్వాలని పంచాయతీ అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షాన ఉద్యమం మరింత తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అప్పలనాయుడుతో పాటు మండల అధ్యక్షుడు వీరంకి పండు, నగర అధ్యక్షుడు కాశీ నరేష్, నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, ధర్మేంద్ర, చిరంజీవి, పవన్, సాయి, కొత్త రమేష్, ఎడ్లపల్లి ఆంజనేయులు, సుందరనీడు ప్రసాద్, గొడవర్తి నవీన్, కొండేటి రమేష్, కుమార్, జాఫర్, మొదలైన జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## ప్రజల సమస్యలు అధికారులకు పట్టావా ? : నర్సీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ రాజన్న వీర సూర్య చంద్ర



నర్సీపట్నం ( జనస్వరం ) : నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో గల నర్సీపట్నం మున్సిపాలిటీ 13వ వార్డు పెద్ద బొడ్డేపల్లి రామాలయంకు దగ్గరగా ఉన్నటువంటి బ్రాహ్మణ చెరువుకు వెళ్లే కాలువ పూర్తిగా ఆక్రమణకు గురి అవడమే కాకుండా మట్టితో కూరుకుపోయి ఉన్నదని నర్సీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ రాజన్న వీర సూర్య చంద్ర గారు అన్నారు. అంతేకాకుండా చెత్తా చెదారంతో నిండిపోయి అక్కడ ఉన్న స్థానిక ప్రజలు 13 వ వార్డు ఇంచార్జ్ గూడెపు తాతబాబు దృష్టికి తీసుకొని రాగా ఈ విషయంపై వెంటనే స్పందించి ఆ ప్రదేశంలో సందర్శించారు. స్థానిక ప్రజలు ఈ సమస్య చాన్నాళ్ళ నుంచి ఉందని దీనివలన ఇంట్లో నుండి వచ్చినటువంటి డ్రైనేజీలో ప్రవహించే నీరు ప్రవాహం ఎప్పుడూ జరగడం లేదని అది ఎందువల్ల అంటే ఎక్కడికక్కడ ఆక్రమణకు గురైందని వీటి పై స్పందించే నాధుడే కరువయ్యాడు అని అన్నారు. అంతేకాకుండా బ్రాహ్మణ చెరువుకు ప్రధాన కాలువ అని ఇటువంటి ప్రధాన కాల్వను పూడిక తీయించకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. కాలువలో మురికి నీరు పేరుకొనిపోయి దోమల ఉత్పత్తి మరియు దుర్గంధం పేరుకు పోయి ఉంటుందని అక్కడ నివసిస్తున్న ప్రజలు చెబుతున్నారు. వీటిపై తక్షణమే సంబంధిత అధికారులు మరియు పాలక పక్షం వారు దృష్టిపెట్టి ఈ సమస్యను త్వరితగతిన పూర్తిచేయాలని లేనిపక్షంలో ఈ సమస్య గురించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్, నర్సీపట్నం రూరల్ అధ్యక్షుడు ఊడి చక్రవర్తి, గూడెపు తాతబాబు, బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నేతల బుచ్చిరాజు చల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన జనసైనికుడి కుటుంబానికి రూ. 65,000 ఆర్థిక సహాయం




బాపట్ల ( జనస్వరం ) : కర్లపాలెం మండలం గణపవరంలో ప్రమాదవశాత్తు మృతిచెందిన మన జనసైనికుడు అంకిరెడ్డి శేషగిరి గారి మృతికి ప్రగాడ సంతాపాన్ని తెలియచేస్తూ బాపట్ల జనసేన క్రియాశీలక నాయకుల తరపున రూ.15000/- నగదు మరియు కృష్ణ ఇక్కుర్తి గారి ద్వారా USA ప్రవాస జనసైనికులు పంపిన రూ.50000/- చెక్కును బాపట్ల జనసేన పార్టీ తరపున శేషగిరి గారి పెదకర్మ రోజున జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ క్రియాశీలక నాయకులు మరియు కర్లపాలెం మండల క్రియాశీలక నాయకుల చేతుల మీదుగా వారి కుటుంబానికి అందచేయటం జరిగినది.

## నిందితులకు శిక్ష పడేలా చూడాలని పోలీసులను కోరిన ఎమ్మిగనూరు ఇంచార్జ్ రేఖా గౌడ్



కర్నూలు ( జనస్వరం ) : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం ఎర్రబాడు గ్రామానికి చెందిన బేగం బి గారి చిన్న కూతురు హాజర బి అనే అమ్మాయి ఆగస్టు 17 తేదీన జరిగిన సంఘటన గురించి అమ్మాయి కుటుంబ సభ్యులు రేఖగౌడ్ గారిని కలిసి వారి న్యాయం జరగలేదు మాకు న్యాయం చేయండి అని కోరడం జరిగింది. రేఖ గౌడ్ గారు వారికి న్యాయం కోసం పోరాడుతామని మాట ఇచ్చిన విషయం అందరికి విదితమే. ఈరోజు అమ్మాయి తలిదండ్రులు మరియు జనసేన పార్టీ వీరమహిళ విభాగం చైర్మెన్ మరియు ఎమ్మిగనూరు ఇంఛార్చ్ రేఖ గౌడ్ గారు మరియు కర్నూలు జిల్లా నాయకుడు పవన్ కుమార్ గారు ఎమ్మిగనూరు జనసేన సైనికులు కలిసి కోడుమూరు సిఐ గారిని కలిసి సమస్యను వివరించారు. దోషులను శిక్షించాలని అని కోరుతూ అనుమానితులు వివరాలు అందచేయడం జరిగింది. సిఐ గారు సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా నిందితులను విచారించి శిక్ష పడేవిధంగా చేస్తామని అని రేఖ గౌడ్ గారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికులచే నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ — సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న జనసైనికులు



చిత్తూరు ( జనస్వరం ) : ఒకవైపు పక్కా గృహాలులేక మరోవైపు చలిపులికి తట్టుకోలేక గజగజ వణుకుతూ.. అల్లాడుతూ దుర్భరమైనజీవితం గడుపుతున్న నిరుపేదల పట్ల గొప్ప మానవతా హృదయాలతో స్పందించిన జనసైనికులు దుప్పట్లు పంపిణీ చేసి తమ మానవత్వం చాటుకున్నారు. జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో ఆయన అడుగు జాడల్లో నడుస్తున్న ఎందరో యువతీ, యువకులు చాలా మంది జన సైనికులుగా మారి నిరంతరం జనసేవలో తరిస్తున్నారు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో మేముసైతం అంటూ ముందుంటూ అభాగ్యులపాలిట ఆపద్భాంధవులై ఆపన్నహస్తం అందిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా, మార్గదర్శకులుగా విశేష సేవలందిస్తున్నారు. కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ శ్రీ ముద్దినేని వెంకటరమణ ఆధ్వర్యంలో శాంతిపురంలో అందజేశారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు ఇంటిలో పోలీస్ తనిఖీలు అప్రజాస్వామికం – శ్రీ నాదెండ్ల మనోహర్ గారు...

తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారి ఇంటిలో భోగి రోజు రాత్రి వేళ పోలీసులు తనిఖీల పేరిట భయభ్రాంతులకు గురి చేయడం అప్రజాస్వామికం. సంక్రాంతి పర్వదిన సమయంలో, ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా పోలీసులు మా పార్టీ నాయకుడి ఇంటిపైకి తనిఖీలకు వెళ్లడంపై పోలీసు శాఖ సమాధానం ఇవ్వాలి.



ఈ విషయం తెలియగానే శ్రీ శ్రీనివాస్ గారితో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పడం జరిగింది. తనిఖీల పేరిట హడావిడి చేయడం, అక్కడి పోలీసు చర్యలను వీడియోల ద్వారా ఉన్నతాధికారులకు చూపించడం గురించి ఆయన వివరంగా తెలియచేశారు. రాజకీయ ఒత్తిళ్లతోనే పోలీసు శాఖ ఈ విధమైన చర్యలకు పాల్పడిందని అర్థం అవుతోంది. బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీలో నాయకుడిగా ప్రజల కోసం ప్రశ్నిస్తుంటే- అధికార పక్షం ఈ విధమైన అప్రజాస్వామిక రీతిలో బెదిరింపులకు పాల్పడుతోంది. ఇది ఫ్యాక్షనిస్ట్ తరహా రాజకీయమే. శ్రీ శ్రీనివాస్ గారి ఇంటిపై చోటు చేసుకున్న ఈ చర్యలపై పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చర్చించారు. ఈ విషయంలో శ్రీ శ్రీనివాస్ గారికి పార్టీ ధైర్యం చెబుతుంది.. అండగా నిలుస్తుంది అని నాదెండ్ల మనోహర్ గారు తెలిపారు.

### రామతీర్థ పోరాట కమిటీ

పవిత్ర పుణ్యక్షేత్రమైన రామతీర్థంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయం మూలవిరాట్ విధ్వంసంపై దోషులను నిర్ధారించి దండించే వరకు బి.జె.పి.తో కలసి పోరాటం చేయడానికి నలుగురు సభ్యులతో కూడిన కమిటీని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నియమించారు.ఈ కమిటీకి పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి.శివశంకర్ గారు నేతృత్వం వహిస్తారు. సభ్యులుగా పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలు శ్రీమతి పాలవలస యశస్విని గారు, పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ కమిటీ సభ్యులు శ్రీ గడసాల అప్పారావు గారు, డాక్టర్ బొడ్డేపల్లి రఘు గారిని నియమించారు. రామతీర్థంలో స్వామికి అపచారం జరిగి వారాలు గడుస్తున్నా ఈ కేసులో ఇంత వరకు ఎటువంటి పురోగతి లేదు. తమకు స్వేచ్ఛను ఇస్తే ఎటువంటి జటిలమైన కేసునైనా గంటల వ్యవధిలోనే పరిష్కరిస్తామని పోలీసు అధికారులు తరచూ ఆఫ్ ది రికార్డుగా చెబుతుంటారు. మరి ఈ కేసులో పోలీసులకు పూర్తి స్థాయి స్వేచ్ఛను ఇవ్వలేదని అనుమానించవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ కేసులో సత్వర న్యాయం జరపడానికి బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు గారి బృందంతో కలసి ఈ కమిటీ పని చేస్తుంది. జనసేన కార్యకర్తలను అవసరమైన సమయాలలో సమాయత్తం చేస్తూ బి.జె.పి.తో సమన్వయం చేసుకుంటూ ఈ కమిటీ పని చేస్తుంది.

### స్వామి వివేకానంద బోధనలే స్ఫూర్తి – శ్రీ పవన్ కళ్యాణ్ గారు...

శ్రీ రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, శ్రీ లాహిరిమహాశయ, స్వామి యోగానంద వంటి మహానుభావులకు మా తండ్రి గారు పరమ భక్తులు. వారి బోధనలతో పెరిగాను. స్వామి వివేకానంద మాటలు నా మదిలో బలంగా నాటుకుపోయాయి. నేడు ఆ మహనీయుని జయంతి. ఈ సందర్భంగా వివేకానందునికి అత్యంత భక్తిప్రపత్తులతో శిరస్సు వంచి పాదాభివందనాలు సమర్పించుకుంటున్నాను అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు.



స్వామి వివేకానంద భారతదేశంలోనే అత్యంత ఉన్నతమైన విద్యాకోవిదుడు, యోగి, ఆధ్యాత్మిక గురువు, జాతీయవాది, ముఖ్యంగా దేశంలోని యువతకు ఆదర్శప్రాయులు. ఈ రోజు ఆయన జయంతి సందర్భంగా, ఏ ఆదర్శాలను స్వామిజీ నమ్మారో, భారతదేశానికి దక్కాలని కోరుకున్నారో ఆ ఆదర్శాలను దేశ యువత ఆచరించాలి. లేవండి! మేల్కొనండి!! ఆ లక్ష్యాన్ని చేరే వరకూ ఆగకండి!!!

స్వామి వివేకానంద అందించిన పంచ సూత్రాలు

1. యువత గురించి – నాకు నా దేశం మీద నమ్మకం ఉంది. ముఖ్యంగా ఈ దేశ యువత మీద గొప్ప నమ్మకం ఉంది. నా ఆశలన్నీ మీ మీదే. వీరులు పుట్టేది ఎక్కడ నుంచో కాదు.. మన రక్తంలో ఉన్న బలమైన భావన, ఉత్సాహం నుంచే. ఆ వీరులు మన పూర్వీకులు తెలుసుకొన్న శాశ్వతమైన ఆధ్యాత్మిక సత్యాలను ఉపదేశిస్తూ, బోధిస్తూ భూమి నలుచెరగులా ఆ చివరి నుంచి ఈ చివర వరకూ యాత్రలు కొనసాగిస్తూ ఉంటారు.

2. విద్య గురించి – సామాన్య ప్రజలు తమను తాము సిద్ధం చేసుకొని జీవనయానాన్ని కొనసాగించడానికి ఏ విధంగానూ ఉపయోగపడని విద్య, అలాగే, ఒక బలమైన వ్యక్తిత్వాన్ని, దాతృత్వం అందించే ఉత్సాహాన్ని నింపని, సింహం వలే నిలిచే ధైర్యాన్ని అందించలేని విద్యని ఆ పేరుతో పిలవొచ్చా? మనకు కావాల్సిన విద్య మన వ్యక్తిత్వాన్ని రూపొందించేదిగా ఉండాలి. మన మనస్సుకు బలం చేకూర్చేదిగా ఉండాలి. మన తెలివితేటలు పెంపొందించేదిగా ఉండాలి. చివరిగా మన కాళ్లపై మనం నిలబడేలా ఉండాలి. అదే అసలైన విద్య.


3. హిందుత్వం గురించి తన ప్రముఖ చికాగో ప్రసంగంలో ఏమన్నారంటే – హిందూ మతానికి చెందిన వ్యక్తిగా నేను ఎంతో గర్విస్తాను. ఎందుకంటే... అది ప్రపంచానికి సహనాన్ని, సార్వజనీన ఆమోదాన్ని నేర్పించింది. మేము కేవలం సార్వజనీన సహనాన్ని మాత్రమే నమ్మే వ్యక్తులం కాదు. మేము అన్ని మతాలను నిజమని విశ్వసిస్తాము.

4. భారతదేశం గురించి – ఈ భూమి మీద ఏదన్నా ప్రాంతం పుణ్యభూమిగా అవతరించింది అంటే అది తప్పనిసరిగా భారతదేశం మాత్రమే. అలాగే... ఏ ప్రాంతమైతే ఈ భూమి మీద ఉన్న అందరూ కర్మ సిద్ధాంతాన్ని అనుసరించాలని అనుకుంటే ఆ ప్రాంతం తప్పనిసరిగా భారతదేశం మాత్రమే. ప్రతీ వ్యక్తీ దేవుని మార్గంలో పయనించి తుది గమ్యస్థానంగా ఏ ప్రాంతాన్ని భావిస్తాడో అదే భారతదేశం. ఏ ప్రాంతంలో అయితే మానవత్వం అత్యంత స్వచ్ఛతను, ప్రశాంతతను కలిగి ఉంటుందో ఆ ప్రాంతం భారతదేశం. చివరిగా... ఏ ప్రాంతమైతే ఆత్మపరిశీలన, ఆధ్యాత్మికత కలిగి ఉంటుందో అది భారతదేశం మాత్రమే!

5. వ్యక్తిత్వం గురించి – గుర్తుంచుకో...డబ్బు కానీ, పేరు కానీ, ఖ్యాతి కానీ, పాండిత్యం కానీ కష్టాలనే కఠినమైన గోడలను చీల్చుకొని బయటకు రాలేదు. కేవలం వ్యక్తిత్వం మాత్రమే ఆ కష్టాలను బద్దలుకొట్టుకొని బయటకు రాగలదు. నీవు అంతఃశక్తి ఆధారంగానే ఎదగాలి. ఇది నీకెవరూ నేర్పించరు. నిన్ను ఎవరూ ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించలేరు. నీ మనస్సుకు మించిన గురువు వేరెవ్వరూ లేరు. గుర్తుంచుకో!

### గోశాలలో కనుమ వేడుకలు నిర్వహించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు...

మన జీవనయానంలో తోడుగా ఉన్న పశుపక్ష్యాదులను సైతం పూజించడం హిందూ ధర్మంలో కనిపిస్తుంది. కనుమ పండుగ రోజున మన పాడి పంటలకు దోహదపడ్డ పశు సంపదను ఆరాధిస్తాం. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కనుమ వేడుకలను గోశాలలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. హైదరాబాద్ లోని తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న గోశాలలో కనుమకు సంబంధించిన పూజలను చేపట్టారు. గోవులను అలంకరించి వాటికి ఫలాలు, ఇతర ఆహారం అందించి నమస్కరించారు. గోమాతను పూజించడం, సంరక్షించడం మన సంస్కృతిలో భాగం అని శ్రీ పవన్ కళ్యాణ్ గారు విశ్వసిస్తారు. ఆ క్రమంలోనే గోశాలలోని గో సంపదతోపాటు, వ్యవసాయ క్షేత్రంలోని ఇతర పశు సంపద, అక్కడకు చేరే పక్షుల సంరక్షణకు అవసరమైన ఏర్పాట్లపై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.



## జనసైనిక్ పంచ్

శ్రీనివాస్ కుసుమపూడి ( అధికార ప్రతినిధి )

- వందలాది మంది చిన్నారులను, తల్లులను ఒకేచోట గుంపుగా చేర్చి ఆర్భాటంగా సభలు పెట్టినా కరోనా ఏం చేయదు. ఎన్నికలు పెడితే మాత్రం కరోనా వచ్చేస్తుంది. కరోనాకి ప్రభుత్వ కార్యక్రమాలంటే ఎందుకంత ప్రేమ, ఎన్నికలంటే ఎందుకంత కోపం అంటారు CEOAndhra గారూ???
- “కొందరిని కొంతకాలం మోసం చేయొచ్చు... అందరినీ కొంతకాలం మోసం చేయొచ్చు. కానీ, అందరినీ అన్ని వేళలా మోసం చేయడం సాధ్యం కానేకాదు”. చరిత్ర చెపుతోన్న సత్యం ఇదే. అధికార మదంతో ఎగిరెగిరిపడుతోన్న ‘బోడిలింగాల బ్యాచ్’ తెలుసుకోవాల్సిన నిజం కూడా ఇదే.

### వీర జవాన్లకు వందనం – శ్రీ పవన్ కళ్యాణ్ గారు...

జనవరి 15... ఆర్మీ డే. భారతీయులందరికీ పుణ్యదినం. మన వీర జవానుల త్యాగాలను త్రికరణ శుద్ధిగా స్మరించుకునే రోజు. 130 కోట్లమంది భారతీయుల ప్రాణాలను అనుక్షణం రక్షించే జవానుల రుణాన్ని మనం ఏమిచ్చి తీర్చుకోగలం. నిండైన మనసుతో వారికి జేజేలు పలకడం తప్ప. ఎండనక, వాననక, కాలాలకు అతీతంగా అహర్నిశలు మన దేశపు సరిహద్దులను కాపాడే మన సైనికుల త్యాగనిరతి వెలకట్టలేనిది. మన ప్రాణాలను రక్షించడానికి తమ ప్రాణాలను అడ్డువేసే వారి ధీరత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతాపూర్వకంగా సెల్యూట్ చేస్తున్నాను. ఈ దేశాన్ని కాపాడే వీరపుత్రులకు నా తరపున, జనసేన శ్రేణుల తరపున జేజేలు పలుకుతున్నాను అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు.

### ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందించిన తణుకు ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు



తణుకు ( జనస్వరం ) : తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలం రేలంగి గ్రామం లో వైస్సార్ పార్టీ వారు ఏర్పాటు చేసిన ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో ప్రమాదవశాత్తు కొబ్బరి చెట్టు విరిగిపడి ఇద్దరు మరణించగా తీవ్రంగా గాయపడిన ఆరుగురు మహిళలను తణుకు జిల్లా కేంద్ర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ ఆరుగురు క్షతగాత్రులను హాస్పిటల్ నందు తణుకు జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ విడివాడ రామచంద్రరావు ఆత్మీయంగా పలకరించి తనవంతు సాయంగా మరణించిన కుటుంబానికి 10000/- రూపాయలు మరియు గాయపడిన వారికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం చేశారు.

## భవిష్యత్ నాయకులను తయారు చేయడమే లక్ష్యం : యుగంధర్ పొన్న



చిత్తూరు ( జనస్వరం ) : గంగాధర నెల్లూరు నియోజకవర్గం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు శిక్షణా కార్యక్రమం గంగాధర నెల్లూరు మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి యుగంధర్ పొన్న మాట్లాడుతు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు మూడవ విడతలో ఈ నియోజకవర్గాన్ని ఎంపిక చేయడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం భవిష్యత్ నాయకులను తయారు చేయడం, వీరిలోనుండి సర్పంచి, ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ అభ్యర్థులను తయారు చేయడం, అవసరమైతే ఎమ్మెల్యే అభ్యర్థులకు కూడా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారిలో నుండి తీసుకు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆరోగ్య భీమా సౌకర్యం 5 లక్షలు, అనారోగ్యం పాలైతే యాభై వేలు వైద్య ఖర్చులకు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఇది జనసైనికులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేశారు. గౌరవ అధ్యక్షులు లోకనాధం నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గం లో 4500 మంది సైనికులకు భీమా సౌకర్యం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. తప్పకుండా ఈ నియోజకవర్గం లో 4500 క్రియా సభ్యత్వాలు నమోదు చేస్తాని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆరు మండలాల అధ్యక్షులు రాజారత్నం, రాజు, చిరంజీవి, సురేష్, పురుషోత్తం, భాను ప్రసాద్, సమన్వయ కర్తలు హరి, నరేష్ రెడ్డి, రాఘవ,వెంకటేష్, వాలంటీర్ లు విజయ్, సోము, నవీన్, భాస్కర్ రెడ్డి, సూర్య, దిలీప్ చిరంజీవి యువత అధ్యక్షులు పాల్గొన్నారు.

## పేదలకు ౨౦ వేల రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన జనసైనికులు



విజయనగరం ( జనస్వరం ) : ఎల్.కోట మండలం కొట్యాడ గ్రామంలో నేనుసైతం సేవ సంగమ్ శ్రీ జొన్నపల్లి శివాజీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో గ్రామంలో పేదలకు 20 వేలు రూపాయలు నిత్యావసర సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ తరపున ముఖ్య అతిధిగా నియోజకవర్గం నాయకులు శ్రీ వబ్బిన సతీష్ గారు చేతుల మీదుగా అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడో ఏదో జరిగినప్పుడు కాకుండా శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఆదర్శంగా తీసుకొని గత ఆరు ఏళ్ళగా ప్రతీ ఏడాది కూడా సంక్రాంతి రోజున ఇటువంటి కార్యక్రమం చెయ్యటం సంతోషకరం. జనసేనాని ఆశయాలే మాకు స్పూర్తి అనిజనసేన నాయకులు అన్నారు. యువత అంతా కూడా దీనిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జల్లికట్టు వీక్షకులకు అన్నదానం చేసిన చంద్రగిరి నియోజకవర్గ రంగంపేట జనసైనికులు



చిత్తూరు ( జనస్వరం ) : సంక్రాంతి సంబరాలలో భాగమైన కనుమపండుగను పురస్కరించుకొని చిత్తూర్ జిల్లా చంద్రగిరి నియోజక వర్గం A .రంగంపేట నందు చంద్రగిరి నియోజక వర్గం జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేవర మనోహర పర్యవేక్షకులుగా, జనసేన పార్టీ PAC సభ్యులు Dr .పసుపులేటి హరిప్రసాద్ గారు గౌరవాధ్యక్షులుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, జల్లి కట్టు వీక్షకులకు మజ్జిగ, ఫుడ్ పాకెట్స్ మరియు వాటర్ పాకెట్స్ అందజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు జనసేవ కార్యక్రమంగా నిర్వహించామన్నారు. రాబోయే రోజుల్లో మరింత సేవలు చేస్తూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘనంగా నిర్వహించిన రంగంపేట జనసైనికులు కిషోర్, వేణు, కరుణాకర్, హేమాద్రి, బాను, వినోద్ మిగిలిన జనసైనికులకు అభినందనలు తెలియజేసారు.

## మలేషియాకు బతుకుదెరువు కోసం వెళ్ళిన మహిళ ఆచూకీ కోసం గాలింపు : సహాయం అందిస్తామన్న జనసేన నాయకులు



రాజంపేట (జనస్వరం): రాజంపేట అప్పరాజు పేటపంచాయతీలోనివసించేతాళ్ళపాకసుబ్బన్న చెల్లెలు మందా అనసూయమ్మ భర్త చనిపోయి తన మూడేళ్ల పాపను చూసుకోవటం కోసం పసి పాపను అన్న ఇంట్లో వదిలి బతుకుదెరువు కోసం రైల్వే కోడూరు వై కోట కు చెందిన ఏజెంట్ ద్వారా మలేసియా వెళ్ళింది. అప్పటి నుండి ఎలాంటి సమాచారం లేకుండా ఉండిపోయింది.. మలేసియా వెళ్లిన రోజు నుండి ఏజెంట్ దేవాతో ఎలాంటి సమాచారం లేకపోవటంతో ఏజెంట్ దేవా అనే వ్యక్తి రైల్వే కోడూరు మండలం వై కోట వాసి అయినందున ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్ లో 2019 నవంబర్ లో ఫిర్యాదు చెయ్యగా ఏజెంట్ వివరాలు తెలుసుకొని వీడియో కాల్ చేయించి మాట్లాడించారు.. ఆ తర్వాత రెండు నెలల తర్వాత మళ్లీ ఎలాంటి సమాచారం లేకుండా పోయింది.. వారం రోజుల క్రితం ఒక తమిళ మహిళ చేరదీసి వాట్సప్ ద్వారా కాల్ చేసి మోసపోయానని తన దగ్గర డబ్బు, పాస్ పోర్ట్ లేదు తిరిగి వచ్చేస్తా అని ఏడుస్తూ చెప్పగా అది రాజంపేట జనసేన పార్టీ నాయకుల దృష్టికి వచ్చింది. వారిని విచారించి మలేసియా లో ఉన్న మహిళతో మాట్లాడి, ఓబులవారి పల్లె పోలీస్ స్టేషన్ కెళ్ళి వివరాలు సేకరించి ప్రవాసాంధ్ర కేంద్రం ద్వారా ఆమెను తిరిగి రప్పిస్తామని ఆమెకు, ఆమె కుటుంబానికి మనో ధైర్యాన్ని నింపి వారి నుండి వ్రాత పూర్వకంగా సమస్య వివరాలను తీసుకొన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రవాసాంధ్ర సేవా కేంద్రం ద్వారా బాధిత మహిళను తిరిగి ఇండియాకు తెచ్చే ప్రయత్నం చేస్తాం అని PSV ప్రతినిధి ఫోన్లో జనసేన నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు బాల సాయి కృష్ణ, కత్తి సుబ్బారాయుడు, తాళ్ళపాక శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మకర సంక్రాంతి పండుగ రోజున పేద పిల్లలకు వస్త్రాలు పంపిణీ



రైల్వేకోడూరు ( జనస్వరం ) : రైల్వే కోడూరు నియోజక వర్గంలో వెంకటరెడ్డి పల్లి, కోడూరు పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న పేద కుటుంబంలో ఉండే ఆడ బిడ్డలకు మరియు అనాధ బాలికలకు తెలుగింటి పండుగ అయిన సంక్రాంతికి తోటి పిల్లల తో సమానం గా కొత్త బట్టలు కట్టు కోవాలని, వారికి ఆనోందత్వాన్ని పంచాలనే ఉద్దేశంతో వస్త్రాలు అందించారు. పవన్ కళ్యాణ్ గారి ఆశయ సిద్ధాంతాలలో ఒకటి అయినసంస్కృతిసంప్రదాయాలనుకాపాడటంలో భాగంగా స్థానిక జనసేన దళిత నాయకులు నగిరి పాటి మహేష్ గారు పేద పిల్లలకి వస్త్ర దానం చేయడం జరిగినది. వారు మాట్లాడుతూ సృష్టి లో కూడు, గూడు, గుడ్డ ముఖ్యమైనవి ఇవి మానవుని మౌళిక సదుపాయాలు. కావున సంక్రాంతి పండగ పూట కూడా బిడ్డలకు ఒక జత కొత్త బట్టలు ను తీసివ్వలేని స్థితిలో యిప్పటికి తెలుగు రాష్ట్రాలలో చాలామంది పేదరికంలో మగ్గుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మద్రి రెడ్డి ప్రసాద్ మరియు పలువురు జనసైనుకులు పాల్గొన్నారు.


జన స్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైనవాణినివినిపించాలనుకుంటున్నారా? మీనియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl